# అశాంతి

శ్రీ జె. రాఘవేంద్రరావు

ఆ లాడ్జిలో చక్రవర్తీ, నేనూ రెండేళ్లనుంచి, ఒకే గదిలో ఉంటున్నాము. క్రిందటి సంవత్సరం, చక్రవర్తి చాలా బుద్ధిమంతుడనీ, ఒకరి జోలికీ శొంఠికీ పోడనీ, మంచి సంస్కృతి కలవాడనీ పేరు సంపాదించేడు. ఈ సంవత్సరం, అతని ప్రవర్తనలో విపరీతమైన మార్పు వచ్చింది. లాడ్జిలో ఉన్న వాళ్లందరం, అతన్ని ఒక్క రోజైనా ఉండనివ్వకూడదని తీర్మానించుకున్నామంటే, అతని ప్రవర్తన మాకెంత దుర్భరమైందో బోధపడుతుంది.

నాకు చిత్రకళలో కొంత ప్రావీణ్యత ఉంది. గుంటూరులో చిత్రకళా ప్రదర్శనం పెడుత తెలిసి, ఒక చిత్రం తయారుచేసేను. అది వరూథిని ప్రవరాఖ్యుణ్ణి బలవంతం చెయ్యడం. చూసినవాళ్లందరూ అద్భుతంగా ఉందన్నారు. నేనూ, ఏదో ఒక బహుమానం తప్పకుండా వస్తుందని అనుకొన్నాను. ఒక రోజు మధ్యాహ్నం, గదికి వచ్చేసరికి చక్రవర్తి, వరూధినికి మీసాలు పెడుతున్నాడు. నేను తెల్లబోయి "అదేం పని! చక్రవర్తీ" అన్నాను, చేసినదంతా బూడిదపాలయ్యిందే అన్న బాధతో. "అవ్వే! ఆ యిద్దరిలో మగవాడెవరా అన్న సందేహం రాకుండా అలా చేసేను" అంటూ బయటకు పోయాడు చక్రవర్తి.

ఒకసారి చక్రవర్తి, మా గదికి ఒక స్నేహితుణ్ణి తీసుకొని వచ్చేడు. ఆయన పరిచయమయ్యాక, నన్ను "మీది పెంటపాడు కాదూ" అని అడిగేడు. నేను కాదని జవాబిచ్చేను. కాని కుతూహలం ఆగక "మాది పెంటపాడని మీరెలా అనుకున్నారని" అడిగేను. అయన "అవ్వే! ఊరికేనే" అని నవ్వేడు. "అవును! పెంటపాడు బైరాగులకు ప్రసిద్ధిలే" అన్నాడు చటుక్కున చక్రవర్తి. నా ముఖం కందగడ్డలా అయింది సిగ్గుతో. అతని ధూర్తత్వానికి వళ్లు మండిపోయింది.

ఒకరోజున మేమిద్దరం, కాఫీ హోటలుకి వెళ్ళేం. రెండేసి యిడ్లీలు తెప్పించుకున్నాం. కారప్పొడీ, నెయ్యీ వేసి యిచ్చేడు. చక్రవర్తి ఊరుకోక చట్నీ కావాలన్నాడు. సెర్వరు చట్నీ తెచ్చి అతని ప్లేటులో వేసేడు. అందులో బొద్దింక రెక్క కనపడింది, నాకు. "ఏయ్! చక్రవర్తీ నీ చట్నీలో బొద్దింక" అన్నాను గట్టిగా. అతను ఒక నిమిషం చట్నీకేసి ముఖం చిట్లిస్తూ చూసి, తటాలున నవ్వుతో కొంత చట్నీ తీసి నా ప్లేటులో వేసేడు. సగం సగం తిన్న ప్లేట్లు వదిలేసి లేచిపోయాం. అతని యీ విపరీతప్రవర్తన నాకు అర్థం కాలేదు. మొదటి సంవత్సరంలో, అతనంటే నాకొక విధమైన గౌరవభావం యేర్పడింది. అందువల్ల యీ అత్యాచారాలు నాలో విభ్రాంతిని కలుగజేస్తున్నాయే కాని క్రోధంవరకూ రానివ్వలేదు.

అయితే, అతని యీ వింతప్రవర్తన నా ఒక్కడియెడలనే పరిమితం కాలేదు. ఒక రోజు భోజనాలదగ్గర ఒకరు హంపీ యాత్రకు వెళదాం అన్నారు. ఆ రాత్రి మీటింగు పెట్టేము. ఒకడు చదువు పాడవుతుందిరా అన్నాడు. మరొకడు మా నాన్న డబ్బివ్వడన్నాడు. ఇంకొకడు తన వంట్లో బాగుండలేదన్నాడు. మొత్తంమీద ఆ తీర్మానం మూలబడింది. తెల్లవారి, లేచి చూచేసరికి మా లాడ్జిమీద తాటికాయంతేసి అక్షరాలతో "[illegible] శరణాలయం" అని మసిబొగ్గుతో, రాసి ఉంది. దారినిపోయే వాళ్ళంతా, చదివి, విరగబడి నవ్వుతున్నారు. దాని అర్థం, మేమంతా పట్టే చవటలమన్న మాట. ఇది చక్రవర్తి పని అని తెలియటానికి ఆట్టేసేపు పట్టలేదు. మా లాడ్జి మెంబర్లందరికీ కోపం వచ్చింది. కొందరు అతన్ని నిలేసి అడిగేరు. అతను చిరునవ్వు నవ్వి తల పంకించి వెళ్ళిపోయేడు. ఆ ముఖంలో ఏ భావమూ ప్రస్ఫుటం కాలేదు.

మా లాడ్జికి ఆనుకొని ఒక పెద్దసావిడి ఉంది. అందులో ఒక శాస్త్రిలుగారు పురాణం చెపుతున్నాడు రోజూ. ఆ చుట్టుపట్ల ఉన్న పనిలేనివాళ్లంతా చేరుతారు వినడానికి. ఈ జనాన్ని చూసి శాస్త్రిలుగారు ఉత్సాహంతో పరవశత్వం చెంది "తాళ్ళపాకవారి కవిత్వం కొంత, తన పైత్యం కొంత" అన్నట్లు, అసలుకు చిలవలకి, పలవలు చేర్చి చెప్తూ ఉంటాడు. ఆయనకి మేమంటే కోపం, వెళాకోళం చేస్తామని. "కాగె కాగే పాలు - అలాగే ఉంటుంది మీకు" అంటూ ఉండేవాడు. ఒకరోజున జోరుగా సాగుతోంది పురాణం. ఏమి బుద్ధి పుట్టిందో కాని, చక్రవర్తి ఆడవాళ్ళు ఉన్నవైపు కిటికీదగ్గరకు వెళ్ళి "కవ్వ్వ"మని భయంకరంగా కేకపెట్టేడు. ఆ కేకకు పిల్లలు జడుసుకున్నారు. ఆడవాళ్ళు, ఒకళ్ళమీద ఒకళ్లు పడిపోయారు. పెద్ద గల్లంతయిపోయింది. మాపై కసితీర్చుకోవడానికి అవకాశంకోసం చూస్తున్న శాస్త్రిలుగారు కళ్లెఱ్ఱజేసి "సోదరులారా! ఈదురాగతాన్ని మీరెలా సహించగలరు? మీ సోదరీమణులపై జరిగిన యీ అత్యాచారాన్ని చూస్తూ ఊరుకుంటారా? మీలో పౌరుషం లేదా?" అని రెచ్చకొట్టేడు. "కొట్టండి-పొడవండి" అంటూ ఆ మూకంతా వచ్చి మా లాడ్జిమీద పడ్డారు. మేము సింహద్వారం వేసేసి ప్రాణాలు, అరి చేతుల్లో పెట్టుకొని కూర్చున్నాం.

"ఇంటిదగ్గరనుంచి తేరగా వచ్చినడబ్బు తెగతినికొట్టుకుంటున్నారు. కొడుకుల కాళ్ళు చేతులు విరగదీసేద్దాం" అని అరుపులు వినబడుతున్నాయి బయట. చక్రవర్తి ఏమయ్యాడో తెలియదు. ఒకగంట దాకా గోలచేసి ఎవరిదారిని వాళ్లు పోయారు. మేము బ్రతుకుజీవుడా అనుకున్నాం.

ఆ రాత్రి మీటింగు పెట్టి, చక్రవర్తిని లాడ్జిలోంచి బహిష్కరిస్తూ తీర్మానం చేశాం. విశేషమేమిటంటే తీర్మానం ఓటుకి పెట్టినప్పుడు అందరితోపాటు, చక్రవర్తికూడా చెయ్యి ఎత్తేడు. నా గుండెలో కలుక్కుమంది.

ఆ రాత్రి నాకు సరిగా నిద్రపట్టలేదు. చక్రవర్తిలో యీ మార్పుకు కారణం ఏమిటి? ఏదో నిగూఢమైన రహస్యం అతని జీవితాన్ని ఆవరించి ఉంది. అతన్ని పంపేయాలంటె ఏదో తెలియని బాధకలుగుతోంది. ఉండనిస్తే మా ప్రాణాలమీదకు తెస్తున్నాడు. అతని మనస్తత్వం నాకు బోధపడటంలేదు.

తెల్లవారింది. చక్రవర్తి ప్రక్కమీద లేడు. నాకు ఖంగారు పుట్టింది. బల్లమీద ఒక కవరు కనబడింది. వణుకుతున్న చేతులతో తీసి చదివేను.

రాజీ!

నన్ను మీరంతా లాడ్జినుంచి బహిష్క

రించేరు. చివరకు నీవు కూడా నేను బరువై పోయాను. నేను వెళ్ళిపోతున్నాను. కాని ఎక్కడికి వెడుతున్నానో నాకే తెలియదు.

ఇంతకాలం దురభిమానంతో హృదయంలోనే దాచుకున్న నా దుఃఖమయగాథను నా ప్రాణస్నేహితుడవైన నీముందు పెడుతున్నాను.

క్రిందటి వేసవికాలం సెలవుల్లో మనం యిద్దరం బయలుదేరేము. నేను బెజవాడలో దిగిపోయాను. ఇంటికి వెళ్ళేను. మా నాన్న పలకరించేడు కాని ఆయనలో నన్ను చూచినప్పుడు ఉండవలసిన ఉత్సాహం కనిపించలేదు. అటూ యిటూ తిరిగి దొడ్లోకి వెళ్ళేసరికి అక్కడ దంపుళ్ళ సావిడిలో మంచం మీద ఒక స్త్రీ పడుకొని ఉంది. చిక్కి శల్యమైపోయిన శరీరం. విపరీతంగా దగ్గుతోంది. ప్రక్కన బల్లమీద మందు సీసాలు వగైరాలు ఉన్నాయి. క్షయవ్యాధిలా కన్పడింది. నేను భయంతో మానాన్న దగ్గరకు వెళ్ళి "నాన్నా! ఎవరా మనిషి-క్షయ కాబోలు" అన్నాను. ఆయన ముఖంలో కాంతి లేదు. "ఎవరో నిర్భాగ్యురాలు! మన గుమ్మంముందు పడిపోయింది. లోపలికి తెప్పించి కొద్దిగా వైద్యం చేయిస్తున్నాను. నయమవుతుంది. నీకు భయమైతే ఆ వైపు పోకు" అని చెప్పి మా నాన్న వెళ్ళిపోయాడు.

అనారోగ్యం అంటే ఎంతగానో భయపడే మానాన్న ఒక భయంకరమైన అంటువ్యాధితో బాధపడే, ఊరూ పేరూ లేని మనిషికి, యింత శ్రద్ధగా వైద్యం, పథ్యం పానం చూస్తున్నాడంటే అదంతా కారుణ్యమే నని నే ననుకోలేకపోయాను. అందులో ఏదో ఒక నిగూఢ రహస్యం యిమిడి ఉందేమో ననిపించింది.

ఒకనాటి అర్ధరాత్రి పీడకల వచ్చి, హఠాత్తుగా మెలకువ వచ్చింది. మానాన్న పక్కమీద లేదు. తలుపు దగ్గరగా వేసి ఉంది. అనుమానం వేసి దొడ్లోకి వెళ్ళేను. దంపుళ్ళ సావిడిలో సెమ్మదిగా మాటలు వినపడుతున్నాయి. అటు చూసేను. గుడ్డి దీపపు వెలుగులో ఆ రోగి మంచంప్రక్కన ఉన్న కుర్చీమీద నాన్న కూర్చుని మాట్లాడుతున్నాడు. ఆ మాటలు వినాలన్న కుతూహలం కలిగింది. చుట్టూ తిరిగి వెళ్ళి దగ్గరగా క్రీనీడలో నిలబడ్డాను.

"నే నెంతమాత్రం అంగీకరించను. వాడు తన తల్లి చిన్నతనంలోనే చచ్చిపోయిందన్న అభిప్రాయంలో ఉన్నాడు. ఇప్పుడు నువ్వు వెల్లడిచేస్తే వాడి భవిష్యత్తు నాశనమయి పోతుంది."

"నేను నా బిడ్డను 'నాయనా' అని పిలవకుండా ఆగలేను."




కిటికీదగ్గరకు వెళ్ళి కెవ్వుమని కేక పెట్టాను.

"వాడిని ఏడాది పిల్లాడప్పుడు వదిలేసి, సంసారాన్ని లెక్క చేయకుండా, కామాంధకారంలోపడి లేచిపోయినప్పుడు యీ పుత్రప్రేమ ఏమయిపోయింది? నేను ఆ పసివాణ్ణి చేతుల్లో ఉంచుకొని దూరంగా యీ ఊరువచ్చి యిక్కడ క్రొత్తజీవితం ఆరంభించి సమాజంలో ఘరానాగా బ్రతుకుతున్నాను. ఈ ఇరవైసంవత్సరాలూ అక్కరలేని కొడుకు యీనాడు కావలసి వచ్చేడా? నువ్వు ఆనాడు నన్ను నాశనం చేసేవు. ఈనాడు నీ కొడుకును నాశనం చెయ్యడానికి చూస్తున్నావు."

"నా జీవితం యిక రోజుల్లోకి వచ్చింది. నాలో ప్రతి అణువూ నా కొడుకుకోసం ఘోషిస్తోంది. పుత్రప్రేమ నాలో ఒక ప్రవాహంలా జలపాతంలా విజృంభిస్తోంది.

నేను విడిగా ఉన్నప్పుడు నాకది తట్టలేదు. ఈనాడు నా కొడుకు - వారసత్వాన్ని



'మోత'

శ్రీ వి. చంద్రమౌళీశ్వరరావు, విజయనగరం.

తిరిగింది కన్నులముందు అంధకారం వ్యాపించింది

ఎలావెళ్లి నాపక్కమీద వాలేనో నాకే తెలియదు. నాకర్తవ్య మేమిటి? నేను ఏమీ తెలియనట్లు నటించి, సంఘంలో జరుగుతున్న వివాహాగౌరవాన్ని కాపాడుకోవడమా? లేక చనిపోయేముందు మా అమ్మకోరిన ఆ చిన్న కోరికను తీర్చి ధైర్యంగా నిజపరిస్థితిని అంగీకరించడమా? ఒకటి ఆత్మకు ద్రోహం - రెండవది సర్వనాశనం. ఆ రాత్రి నాహృదయం దుర్భరమైన వేదనాగ్నిలో వేగిపోయింది ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు. మెళకువవచ్చేసరికి తెల్లవారింది ఒక్క దూకులో దొడ్లోకి పరిగెత్తేను. అమ్మను పలకరించటానికి ఆమె - మా అమ్మ అప్పటికే వెళ్ళిపోయింది. నేను హతాశుణ్ణయి పోయాను.

రెండురోజులతర్వాత కృష్ణానదిలో ఒక అనాథ స్త్రీ శవం తేలినట్లు తెలిసింది అది మా అమ్మదేనని తెలుసుకోవడానికి, ఆలస్యం కాలేదు.

రాజా! ఆ అనంతమైన వేదనని లోన యిముడ్చుకొని యిక్కడకు వచ్చేను. నాలోని అశాంతి, బయటి వాతావరణంలోని శాంతిని భరించలేకపోయేది. దాని ఫలితమే యీనాటి నావిపరీత ప్రవర్తనకు కారణం. నేను ఒంటరితనాన్ని భరించలేక సెలవులైపోకముందే యిక్కడకు వచ్చేసేను. ఇక్కడ సంఘంలోకూడా ఉండలేకపోయాను ఇప్పుడు వెళ్లిపోతున్నాను.

రాజా! విన్నావా! నా విషాదగాథ! ఈ నిర్భాగ్యుణ్ణిగురించి ఏదైనా విషాదకరమైన వార్త వింటే, ఒక కన్నీటిబొట్టును మాత్రం విడువు అది చాలు.

హతభాగ్యుడు చక్రవర్తి.

★

## ★ అశాంతి ★

పంచుకొని పుట్టిన నాబిడ్డ నా కళ్ళముందు తిరుగుతూ నన్ను గుర్తించడంలేదు. వాడు 'అమ్మా' అని ఒకసారి పిలుస్తేచాలు, నేను నిశ్చింతగా ప్రాణాలు వదులుతాను."

"అలా కుదరదు. నీ యీ విపరీతమైన కోరిక వాణ్ణి సర్వనాశనం చేస్తుంది. ఈ యిరవై సంవత్సరాలు నా రక్తం ఓడ్చి చేసిన పరిశ్రమ అంతా వ్యర్థమైపోతుంది నీ స్వార్థంకోసం నీ కొడుకును నాశనం చెయ్యాలని చూస్తున్నావు"

కొంచెంసేపు నిశ్శబ్దం.

"అవును నిజమే నేను రేపు ఉదయమే యిక్కడనుంచి వెళ్ళిపోతున్నాను"

"ఎక్కడికి?"

"ఎక్కడనుండి వచ్చేనో - అక్కడికే"

ఆమె నా తల్లి నేను యిక ఒక్కనిమిషం కూడా ఆగలేకపోయాను నా బుర్ర గిర్రున


రవి గ్లిసరిన్ సోపు




రవి గ్లిసరిన్ సోపు అన్నికాలములలో వాడదగినది శరీరమును మృదువుగాను, కాంతిగను ఉంచును సోల్ ఏజంట్లు - ది న్యూ స్టార్ & కో., మద్రాసు 21.